ఓటరుగా నమోదు చేసుకోవాలి

మాట్లాడుతున్న గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండీ రియాజ్

ముషీరాబాద్, జనవరి 25: విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండీ రియాజ్ పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అప్పుడే తన ఆలోచనకు తగ్గ ప్రభుత్వాలు ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు, జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం అధికారి సుధాకర్, డాక్టర్ విజయ్‌కుమార్, కృష్ణకుమార్, వెంకట ఈశ్వర్, లావణ్య, పద్మజ, రమాదేవి, మహేశ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి..

బన్సీలాల్‌పేట్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర శనివారం వైద్య విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిశేఖర్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రముఖులకు సత్కారం

చిక్కడపల్లి,జనవరి25 : దశాబ్దాలుగా తెలుగు సాంస్కృతిక సారస్వత కళా రంగాలకు తెలుగు నాటక, మూడు దశాబ్దాలుగా, విశిష్ట సేలందిస్తున్న వారికి సమీకృత అంతర్జాతీయ సాంస్కృతిక సారస్వత సంఘం (ఇట్కలా) ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సత్కారం చేశారు. అమెరికా పర్యటన ముగించుకుని విజయవతంగా నగరానికి తిరిగి వచ్చిన సాహితీవేత్త దూర్దర్శన్ విశ్రాంత డైరెక్టర్ పాలకుర్తి మధుసూదన రావు, ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు మహ్మద్ రఫీని తెలుగు సంక్రాంతి సందర్భంగా శనివారం ఇట్కలా సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇట్కలా సంస్థ అధ్యక్షుడు సంస్కృతి రత్నన్న, ధర్మారావు, సమావేశంలో కినెన్న రాఘురాం, కిన్నెర, విజయకుమార్, కథక నృత్య గురుశ్రీ అంజు బాబు, సమైక్య భారత సత్యనారాయణ ,ప్రముఖ గాయకుడు డీఏ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అధికారులు, బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ జనవరి 25: ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లగుట్ట జే లైన్‌లో రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన లైబ్రరీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు సకాలంలో నాణ్యతగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత భవనం తొలగించి జీ ప్లస్ పద్ధతిలో నూతన భవనాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. కాగా బస్తీ వాసులు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరగా అదనంగా మరో ఫ్లోర్ మంజూరు చేశామన్నారు. భవనం వెనుక ఉన్న గ్రంథాలయానికి చెందిన ఖాళీ స్థలాన్ని కూడా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న భవనంలో లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బస్తీలోని రోడ్లు అధ్వానంగా మారిందని తెలపగా నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న పార్కు సుభాశ్ మైదానంలో పర్యటించారు. పాత వేచేపట్టి బస్తీవాసులకు అందుబాటులో తీసుకు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ,జలమండలి జీఎం వినోద్‌కుమార్, ఈఈ షఫీ, జీహెచ్ఎంసీ ఏఈ శివకుమార్, హార్టి కల్చర్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వినికిడి పరీక్షలు

అమీర్‌పేట, జనవరి 25 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని వయసుల వారికి ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహిస్తున్నామని బేగంపేట్‌లోని ఏషియన్ ఈఎన్‌టీ వైద్యులు, ప్రముఖ ఈఎస్‌టీ సర్జన్ డాక్టర్ చావా ఆంజనేయులు తెలిపారు. ఆదివారం బేగంపేట్‌లోని పాత సీఎం క్యాంపు కార్యాలయం పక్కనే ఉన్న పుల్లారెడ్డి స్వీట్స్ బిల్డింగ్స్‌లోని ఏషియన్ ఈఎన్‌టీలో ఈ ఉచిత వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ శిబిరంలో ఆడియో మెట్రీ, బరా టెస్ట్, హియరింగ్ టెస్ట్, క్లాకియర్ ఇంప్లాంట్‌కు కావలసిన అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ నిర్వహించే పరీక్షల్లో ఏమైనా వినికిడి సమస్యలు గుర్తిస్తే వెంటనే వాటికి పరిష్కారాన్ని చూపనున్నట్లు తెలిపారు. వినికిడి సమస్యలున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

బన్సీలాల్‌పేట్, జనవరి 25 : బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సాహించాలని బీఆర్ఎస్ నాయకుడు విజయ్ పాల్ అన్నారు. చాచానెహ్రూనగర్‌లోని కమ్యూనిటీ హాలు వద్ద ప్లాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కమ్యూనిటీ హాల్ ఇన్‌చార్జి దినేశ్, ప్లాన్ ఇండియా ప్రతినిధి పద్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రవాణా శాఖ అధికారి స్వామి,సిబ్బంది

బొల్లారం,జనవరి 25: రోడ్డు భద్రతా ప్రతి పౌరుడి బాధ్యత అని తిరుమలగిరి రవాణా శాఖ అధికారి ఎర్ర స్వామి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం బోయిన్‌పల్లి పల్లవి మోడల్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ప్లకార్డులు పట్టుకొని ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీవో స్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన తరువాతే డ్రైవింగ్ చేయాలని,డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడుపకూడదని సూచించారు. సిబ్బంది ఆదర్శ,వేణి,ప్రిన్సిపాల్ రేణు చక్రవర్తి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో రక్తదాన శిబిరం

శిబిరాన్ని ప్రారంభించిన మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్, జనవరి 25 : అఖిల భారత మార్వాడి యువ మంచ్, సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో శనివారం భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు సురేశ్ జైన్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తాము జననీ బ్లడ్ బ్యాంక్ వారితో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణాన్ని కాపాడవచ్చని, ఆరోగ్యవంతులైన యువతీ యువకులు ప్రతి నాలుగు మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈ శిబిరంలో సంస్థ కార్యదర్శి పంకజ్ రాథోడ్, కోశాధికారి ప్రదీప్ తివారి, సభ్యులు నారాయణ్, అశోక్, రాంరాజ్, దినేశ్, రమేశ్, హరీశ్, మంగల రామ్, పాఠశాల హెచ్ఎం స్వరూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినాయక్‌నగర్ డివిజన్ ఈస్ట్ కాకతీయ నగర్ ప్రజలు కోరారు. ఈ మేరకు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసిన ఈస్ట్ కాకతీయ నగర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అవసరమైన చోట బాక్స్ డ్రెయిన్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శానిటేషన్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ మేయర్ ఆదేశించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

జీఎం రామకృష్ణతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్

చిక్కడపల్లి,జనవరి 25: గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న తాగునీటి, సీవరేజీ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రామకృష్ణను కోరారు. శనివారం కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ జీఎం తో కలిసి పెండింగ్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. అదే విధంగా వివిధ బస్తీ, కాలనీల్లో తాగునీటి లోప్రెషర్, సీవరేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక్ రెడ్డి, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My client P.Ramakrishna S/o. P.Yadaiah, instructed me to publish this notice, for the loss of original will deed, vide Doct. No. 88/96/Bk-III, dated 12-7-1996, on 24-1-2025 at 7 PM, in between his house and Raja delux, to take the Xerox on Motorbike, the cover contains the said will deed was lost. Founder of the same be pleased to inform the below signed.

Sd/- K.GOVARDHAN REDDY
Advocate
Cell: 9848138076

76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
SSC Pass/Inter Fail
Govt Approved Courses
MLT, Nursing, Physiotherapy
INTER in 1 Year
MEDICAL COURSE
Admission Guidance
DMLT, Optometry, Radiology, Anesthesia, Operation Theatre, BPT, MPT, Many Courses
SADHANA
Cell: 9703831608

సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న ఫాదర్ చిన్నపరెడ్డి, ఉపాధ్యాయులు

ముషీరాబాద్ : రాంనగర్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ బాయ్స్ హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థులు 100 పైగా తమ సైన్స్ ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ట్రాఫిక్ కంట్రోల్ మెథడ్స్, ప్రొడక్షన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఫ్రమ్ వేస్ట్, విండ్ కోల్, వాటర్, ఆర్గానిక్ ఫార్మింగ్, రేన్ వాటర్ హార్వెస్టింగ్ ప్లాంట్, సెసిమోగ్రాఫ్, మష్‌రూమ్ కల్టివేషన్, వాటర్ ప్యూరిఫికేషన్, నాచురల్ కెలామిటిస్, సేవ్ ఎర్త్ ,హైడ్రాలిక్ లిఫ్ట్, వర్కింగ్ మోడల్స్ ఆఫ్ ఇంటర్నల్ ఆర్గాన్స్ లాంటి నమూనాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ చిన్న పరెడ్డి, కరస్పాండెంట్ ఫాదర్ ప్రవీణ్‌లను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్‌లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సైన్స్ టీచర్లు అక్సావాణి, శ్రావణి, రమ్య, ప్రత్యూషలను ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ చిన్నప రెడ్డి అభినందించారు.

హెబ్రోను చర్చి ప్రాముఖ్యతను కాపాడుతాం

మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ జాన్ సుందరం, ట్రస్ట్ వైస్ చైర్మన్ ఇమ్మానుయిల్

చిక్కడపల్లి,జనవరి25 : ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులకు గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమైన గోల్కొండ క్రాస్ రోడ్‌లోని హెబ్రోను చర్చిలో వివాదాలకు అవకాశం లేకుండా సొసైటీ, ట్రస్ట్ సభ్యలంతా ఏకతాటిపై ముందుకు సాగాలని నిర్ణయించినట్లు సొసైటీ చైర్మన్ జాన్ సుందరం, ట్రస్ట్ వైస్ చైర్మన్ ఇమ్మనుయిల్ తెలిపారు. శనివారం గోల్కొండ క్రాస్ రోడ్స్‌లోని గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోను చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత గల హెబ్రోను చర్చికి దేశ వ్యాప్తంగా అనుబంధ చర్చిలు ఉన్నాయని, ప్రధాన కేంద్రంగా గోల్కొండ చర్చి కొనసాగుతుందని, లోకల్ చర్చి కాదని స్పష్టం చేశారు. చర్చి యొక్క ప్రాముఖ్యతను కాపాడేందుకు సొసైటీ ట్రస్టులకు 20 సంవత్సరాలుగా ఉన్న వక్కన పెట్టి రాజీ పడి చర్చి నిర్వహణ బాధ్యతలు చేపడుతున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు స్థానికంగా ఉన్నవారిని ఉసిగొలిపి తమను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. తమ, తమ సభ్యుల పై అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమకు తగిన రక్షణ కల్పించాలని కోరారు.

పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలి

ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఓయూ పీహెచ్‌డీ కేటగిరీ 2 కింద ప్రవేశాలకు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డికి విద్యార్థి నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మూడేళ్లుగా వర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాలు నిర్వహించకపోవడంతో పెద్ద సంఖ్యలో పీహెచ్‌డీ ఖాళీలున్నాయని గుర్తు చేశారు. యూజీసీ నిబంధనల ప్రకారం 62 ఏళ్ల వరకు ప్రొఫెసర్లకు గైడ్‌షిప్ ఉంటుందని, దాని ఆధారంగానే ప్రొఫెసర్లకు గైడ్‌షిప్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్హత పరీక్షలో ఓసీలకు 40 శాతం, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 35 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం మార్కులను కటాఫ్‌గా నిర్ణయించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తింపు పొందిన అన్ని ప్రభుత్వ పరిశోధన కేంద్రాలలోని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు గైడ్‌షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఫీజులను తగ్గించాలని కోరారు. స్టేట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

హరికుమారిపై చర్యలు తీసుకోవాలి

కవాడిగూడ, జనవరి 25: సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ప్రెసిడెంట్ మంజూషను కులం పేరుతో దూషించి ఇబ్బందులకు గురిచేస్తున్న గూడూరి హరికుమారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సఖి జాతీయ మహిళా మండలి ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ, జాతీయ అధ్యక్షురాలు మంజూష పాల్గొని మాట్లాడుతూ సఫిల్‌గూడ సీతారాం నగర్ ఆర్తి ఎన్ క్లేవ్‌లో నివాసం ఉంటున్న హరి కుమారి తన ఇంటి పక్కనే ఉంటున్న దళిత మహిళ ఆర్మీ కుటుంబానికి చెందిన సఖి జాతీయ మహిళా మండల అధ్యక్షురాలు మంజూషను అకారణంగా కుల అహంకారంతో వేధిస్తుందని ఆరోపించారు. హరి కుమారి నుంచి మంజూషకు ప్రాణభయం ఉందని ఆమెకు రక్షణ కల్పించాలన్నారు. సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు శ్యామల, సుజాత, వర లక్ష్మి, సురేఖ, స్వరూపా, మంగాదేవి, ఈశ్వరమ్మ, లక్ష్మిబాయి, శారద, రాజేశ్వరి, దమ్మక్క, లక్ష్మి, రేణుక, శ్రీలత పాల్గొన్నారు.

అడ్డగుట్ట, తుకారాంగేట్‌లో డ్రగ్స్ అధికారుల తనిఖీలు

మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు

సికింద్రాబాద్,జనవరి25: డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి అడ్డగుట్ట లోని గోదాం పైన దాడులు నిర్వహించి అక్రమంగా నిలువ ఉంచిన 2.20లక్షల విలువైన మందులను స్వాధీన చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు యాంటీ నార్కొటిక్స్ డ్రగ్స్ డీజీ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అడ్డగుట్ట, తుకారాంగేట్ లోని నివాసంలో తనిఖీలు నిర్వహించి సిద్ధి శ్రీధర్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా 27రకాల మందులను నిలువ ఉంచి అమ్ముతున్నట్లు గుర్తించినట్లు సికింద్రాబాద్ డ్రగ్స్ ఇన్ స్పెక్టర్ గోవింద్ తెలిపారు. అంతేకాకుండా ఆయుర్వేద మందులని దేవ టోన్ సిరప్ తో కిడ్నీలోని రాళ్లు కరిగిపోతాయని, శతపుష్ప పండు పొడి, కోర్‌ఫోలియో మాత్రలు వాడితే జ్వరం ఇట్టే తగ్గిపోతుందని అవాస్తవాలు ప్రచారం చేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. లైసెన్స్ లేకుండా మందులను నిలువ ఉంచిన, విక్రయాలు జరిపిన డ్రగ్స్ ,కాస్మెటిక్స్ యాక్ట్ ప్రకారం నేరమని తెలిపారు. ఇటు వంటి వ్యక్తులకు అమ్మకాలు జరిపిన హోల్ సేల్ వ్యాపారులు, డీలర్స్ కూడా శిక్షార్హులవుతారని వెల్లడించారు.

వర్గీకరణతోనే షెడ్యూల్ కులాల అభివృద్ధి

మాట్లాడుతున్న ఎస్సీ సంఘీభావ కమిటీ కన్వీనర్ భరత్ భూషణ్

చిక్కడపల్లి,జనవరి25: షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధి వర్గీకరణతోనే సాధ్యమవుతుందని ఎస్సీ సంఘీభావ కమిటీ కన్వీనర్ అపికట్ల భరత్ భూషణ్ అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సంఘీభావ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ భరత్ భూషణ్, సభ్యుడు పల్లేల వీరస్వామి మాట్లాడారు. వర్గీకరణతోనే షెడ్యూల్డ్ కులాల ఐక్యత సాధ్యమవుతుందన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న ఏ కులానికి అన్యాయం జరగకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం విభజించాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్లు ముత్తయ్య, నధానియేల్, డాక్టర్ చీమ శ్రీనివాస్, జూపాక సుభద్ర, కృపాకర్ మాదిగ, గండి కృష్ణ, రాంబాబు, వశపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని బైసన్ ఆశా స్కూల్‌లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బైసన్ స్కూల్ అధ్యక్షుడు సుదీప్ జాస్ బహుమతులు అందజేశారు. –సికింద్రాబాద్,జనవరి 25

వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్ తదితర కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఈడీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును మార్చి 4వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎంబీపీ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఎంబీఏ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ సీబీసీఎస్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, ఎంబీఏ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 13వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఫార్మ్‌డీ రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఫార్మ్‌డీ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఫార్మ్‌డీ, ఆరేళ్ల ఫార్మ్‌డీ కోర్సుల మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి వచ్చే నెల 3వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

పరిశోధనలపై దృష్టి సారించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 25: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని పలువురు వక్తలు సూచించారు. ఓయూ కెమిస్ట్రీ విభాగం, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసర్చ్ హైదరాబాద్ (టీఐఎఫ్ఆర్‌హెచ్) సంయుక్తంగా లెక్చర్ సిరీస్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'పాస్చరస్ బేస్‌డ్ లిగాండ్స్ ఇన్ మాలిక్యులార్ మాగ్నెటిజం'అనే అంశంపై టీఐఎఫ్ఆర్‌హెచ్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వాడపల్లి చంద్రశేఖర్, 'టోటల్ కెమికల్ ప్రోటీన్ సింథసిస్'అనే అంశంపై డాక్టర్ కళ్యాణేశ్వర్ మండల్, 'ఓపెన్ షెల్ కాంపౌండ్స్ ఇన్‌వాల్వింగ్ ఫిఫ్త్ అండ్ సిక్స్త్ ఎలిమెంట్స్'అనే అంశంపై డాక్టర్ అనుకుల్ జాన, 'టెయిలర్డ్ మాలిక్యులార్ డిఫ్యూజన్ ఇన్ నానోపోరస్ మెటీరియల్ ఫర్ సపరేషన్ అండ్ కేటాలసిస్'అనే అంశంపై డాక్టర్ రితీష్ హల్దార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విభాగం హెడ్ ప్రొఫెసర్ మనోహర్, ప్రొఫెసర్ జె. రాంచందర్, డాక్టర్ ఎం. కవిత, ఇతర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధయ్యగౌడ్‌కు గౌరవ డాక్టరేట్

కంటోన్మెంట్, జనవరి 25: సామాజిక సేవకుడు నోముల సిద్ధయగౌడ్ కెనడాకు చెందిన బ్రోమి టోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. శనివారం బెంగుళూరు పట్టణంలో విశ